# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

మంగళవారం 21 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 21, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12




దుబ్బాకలో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు

## పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి

- ముచ్చటగా మూడోసారి కేసీఆరే ముఖ్యమంత్రి
- చేతల మనిషి కావాలా...మాటల గారడీ మనిషి కావాలా...

11

- బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు వేస్తే మురుగు కాల్వల్లో వేసినట్లే
- దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి
- అభివృద్ధిలో దుబ్బాక పరుగులు పెట్టాలి
- ఈనెల 26న దుబ్బాకలో సీఎం కేసీఆర్ పర్యటన
- ఆర్థిక,వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

వర్గల్‌లో మంత్రి హరీశ్‌రావు రోడ్ షోకు భారీగా హాజరైన జనం



# గజ్వేల్‌లో కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజార్టీ ఖాయం

**సీఎం కేసీఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి**

- తప్పిపోయి కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైతం
- బీజేపీ గ్యాస్ ధరలు, జీఎస్టీ పెంచింది
- సీసాలు, పైసలకు మోసపోవద్దు
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- గజ్వేల్, వర్గల్, ములుగు రోడ్ షోల్లో మంత్రి

**గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజార్టీ** ఖాయమని మంత్రి తన్నీరు హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. సమైక్య పాలనలో ఆగమైన గజ్వేల్‌ను సీఎం కేసీఆర్ పరుగులు పెట్టిస్తున్నట్లు తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి పూర్తి హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పేదల బతుకులు మార్చేది సీఎం కేసీఆర్ మాత్రమేనని గుర్తుచేశారు. గంపగుత్తగా మరోసారి కారుగుర్తుకు ఓటేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు. మంత్రి హరీశ్‌రావు సోమవారం గజ్వేల్, వర్గల్, ములుగులో నిర్వహించిన రోడ్‌షోల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓటు మన తలరాతను మారుస్తదన్నారు. సీసాలు, పైసలకు ఎవరూ మోసపోవద్దని, సద్దితిన్న రేవు తలవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో గజ్వేల్ ఎట్లుండే.. ఇప్పుడు ఎట్లయ్యిందో అందరికీ తెలిసిన విషయమేనని చెప్పారు.

*– గజ్వేల్/వర్గల్/ములుగు/నవంబర్ 20*

12



గజ్వేల్ రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

## ఆశీర్వదించండి

11

- అభివృద్ధి చేసి చూపిస్తా... పేదల సమస్యలను పరిష్కరిస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- దుబ్బాకలో జరిగిన ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్న ఎంపీ


